# తెలుగు (TELUGU)

## (205)

## అభ్యసన మూల్యాంకనము I

## Assignment - I

## (పాఠములు 1 నుండి 9)

**మొత్తం మార్కులు : 25**

సూచన : (1) అన్ని ప్రశ్నలకు సమాధానములు తప్పక వ్రాయవలెను. మార్కులు అన్నిటికీ సమానము.

(2) సమాధాన పత్రములోని పై భాగములో మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు, అధ్యయన కేంద్రము పేరు, విషయము (సబ్జెక్టు) మొదలైనవి రాయండి.

I. క్రింది పద్యభాగాలని చదివి, వాటి క్రింద ఇచ్చిన ప్రశ్నల్లో రెండింటికి 60-80 పదాలకు మించకుండా జవాబు వ్రాయండి.

(a) "...నోరున్, కుమ్మరి మన్ను తవ్వినట్టి గుంటర సుమతీ"
ఇక్కడ కవి దేనిని మట్టి గుంట అన్నాడు? ఎందుకలా అన్నాడు?

(b) దానము సేయగోరిన, వదాన్యున కీయగ శక్తి లేనిచో
నైన, పరోపకారమునకై, యొక దిక్కున దెచ్చి..."
నిజమైన, దాతకి ఇచ్చే శక్తి లేకపోయినా, అర్థులడిగిన
దానిని ఎలా ఇస్తాడని కవి చెప్పాడో వివరిస్తూ,
మీ చెల్లెలికి ఒక లేఖ రాయండి.

(c) "విద్య నృపాల పూజితము, విద్యనెరుగని వాడు మర్త్యుడే"?
విద్యతో సమానమైన సంపద మరొకటి ఏమిటి?

II. క్రింది వానిలో ఏ రెండింటికైనా 60-80 పదాలో జవాబు రాయండి.

(a) మనమంతా భారతీయులమనే భావన అంతర సూత్రంగా మన దేశంలో ఎలా ప్రతీతమవుతోంది?

(b) మంచి మనస్సు, సంకల్ప బలం వుంటే "నివేమైనా చేయగలవు" అని భీమన్న గారు ఎలా చెప్పారు? బోయి భీమన్న గారిని గురించి రాయండి.

(c) నిద్రిస్తున్న తెలుగు జాతిని మేల్కొల్పడానికి కవి చేసిన ప్రయత్నం, మీ ఉద్దేశంలో సరియైనదేనా? అయితే ఎందుకో సకారణంగా వివరించండి.

III. క్రింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

(a) శాస్త్ర దృష్టి అంటే ఏమిటి? దానిని ఎలా సాధించాలి?

లేదా

శాస్త్ర దృష్టి సర్వోత్తమమని ఎలా చెప్పగలం?

IV. క్రింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

"ఎందుకు పారేస్తాను నాన్నా" కథలో కనిపిస్తున్న అభ్యుదయ భావాల్ని విశదీకరించండి.

లేదా

క్రింది అనుచ్ఛేదం చదివి దానిని మూడో వంతుకు క్లుప్తీకరించండి. ఒక శీర్షికను సూచించండి.

"ఆంధ్రదేశమున పుట్టి పెరిగినవాడే. అధమా ధమ మారు సంవత్సరము యాడు వరకూ ఆంధ్రమున మాటలాడిన వాడే. అట్టి వాడాంగ్లేయ భాషనభ్యసించిన మాత్రమున నిప్పుడాంధ్రమున మాటలాడ లేకుండునా? ఆశ్చర్యము-అవిశ్వసనీయము, అసత్యము. ఆంధ్రమున నాతనిని మాటలాడకుండ జేసినది అశక్తి కాదు. అనిష్టత, అసహ్యత. అది శిలాక్షరమైన మాట. వ్యసనములన్నిటి కంటె నాంధ్రమున మాటలాడుట సిగ్గు సిగ్గు - తప్పు - నీచత - అధమత - కులహీనత అను అభిప్రాయము మన అధ్యక్షుల వారికి మన దౌర్భాగ్యమున దాపురించినది. మన భాషకు ఎంతటి దుస్థితి దాపురించినది? తేనెలొలుకు తెలుగు భాష, దేశ భాషలందు తెలుసు లెస్స అనిపించుకున్న భాష, పాశ్చాత్యులచే "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని మన్ననలందిన భాష. జిగి బిగి కలిగి వ్యాసమునకు ఉపన్యాసమునకు, కవిత్వమునకు, గానమునకు సంపూర్ణార్హత గల భాషయే.

ప్రాజెక్టు పని:

V. నేడు వార్తా పత్రికల్లోనూ, టి.వి. లోనూ ప్రచురితమవుతున్న, ప్రదర్శించబడుతున్న ఏవైనా ఐదు ప్రకటనలని ఎంచుకుని రాసి, వాటిలోని విషయమును భాషా విశేషాలని విశ్లేషిస్తూ, ఒక్కొక్క దానికి రెండేసి ఉదాహరణలనివ్వండి.

# తెలుగు (TELUGU)

## (205)

## అభ్యసన మూల్యాంకనము II

## Assignment - II

## పాఠములు 10 నుండి 17

**మొత్తం మార్కులు : 25**

సూచన : (1) అన్ని ప్రశ్నలకు సమాధానములు తప్పక వ్రాయవలెను. మార్కులు అన్నిటికీ సమానము.

(2) సమాధాన పత్రములోని పై భాగములో మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు, అధ్యయన కేంద్రము పేరు, విషయము (సబ్జెక్టు) మొదలైనవి రాయండి.

I. క్రింది ప్రశ్నల్లో <u>రెండింటికి</u> 60-80 మాటల్లో జవాబు వ్రాయండి.

(a) "శిశుర్వేత్తి, పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణి :"
అన్న సూక్తిని బట్టి లలిత కళలలో సంగీతానికున్న ప్రాముఖ్యం ఎలాంటిదో వివరించండి

(b) తొలి తెలుగు కవయిత్రిగా తాళ్ళపాక తిమ్మక్కని పరిచయం చేస్తూ, వెంకట కవి తిమ్మక్కని అనుకరించిన సన్నివేశాన్ని ఒక దానిని ఉదహరించండి.

(c) భారత జాతి కష్టాలను కడతేర్చి, భారతదేశానికి యశస్సును ఏ విధంగా గాంధీజీ చేకూర్చాడో వివరిస్తూ మీ మిత్రునికి ఒక లేఖ రాయండి.

II. క్రింది ప్రశ్నల్లో <u>రెండింటికి</u> 60-80 మాటల్లో జవాబు రాయండి.

(a) శివధనుస్సును చూసిన రాకుమారులు ఏమనుకున్నారు? ఏమి చేశారో వివరించండి?

(b) శివతాండవం సమయంలో సంధ్యావతి యొక్క సంబరం ఏమిటి?

(c) ఈ వాక్యాలలో క్రింది గీతలున్న పదాలకి సరైన అర్థం ఎంపిక చేసుకుని రాయండి.

(i) వారిని భారతీయ జీవన <u>స్రవంతిలో</u> భాగస్వాములుగా చేయడానికి కృషి జరుగుతోంది.
(i) స్వశక్తి (ii) ప్రవాహం

(ii) సర్వేశ్వరు నభినయ మహాముసు
కుచ్చెళు లెల్లెడ విచ్చల విడిగా <u>దుసికిళ్ళాడగ</u>
(i) తిరగటం (ii) జారుటలు

(iii) <u>ఆకుంచిత</u> తిర్యక్ప్రసారి లజ్జా మధుర కటాక్ష పాతమేమిటి?
(i) వంకరగా (ii) అనుసరించిన

(iv) వినుండిదె మత్కుమార్తెకై <u>యుంకువ సేసినాడ</u>
(i) నిశ్చయం (ii) కట్నం/శుల్కం

(v) నగరాల దుర్లక్షణాలో లంచాలు, <u>కూట సాక్ష్యాలు</u> ముఖ్యమైనవి
(i) ఎంతో మంది కలిసి ఇచ్చే సాక్ష్యం (ii) అబద్ధపు సాక్ష్యం

III. క్రింది దానికి <u>250 మాటల్లో</u> జవాబు రాయండి.
లలిత కళలలో శిల్పకళ విశిష్ఠత ఏమిటి?

<u>లేదా</u>

దుర్గాబాయి మద్రాసులో ఉప్పు సత్యాగ్రహాన్ని ఎలా నిర్వహించిందో తెల్పి, ఆమె ఒక స్త్రీ మూర్తి మాత్రమే కాదు, ప్రేరణ ప్రోత్సాహాలనిచ్చే మహాశక్తి అన్న మాటల్లో గల సత్యాన్ని పరిశీలించండి.

IV. క్రింది <u>ప్రశ్నకు 250 మాటల్లో</u> జవాబు రాయండి.

గిరిజనుల వేషధారణలోను, వారి కళలలోను ఎటువంటి ప్రత్యేకతను మీరు గమనించారు?

లేదా

అలంకారములను వివరిస్తూ ఒక పట్టికను తయారు చేసి, క్రింది అలంకారముల లక్షణములను తెల్పి ఒక్కొక్క దానికి రెండేసి ఉదాహరణలనివ్వండి.
(i) ఉత్ప్రేక్ష (ii) రూపకం (iii) అర్థాంతరన్యాసం (iv) అనుప్రాస (v) అతిశయోక్తి

ప్రాజెక్టు పని:

V. బాల్య వివాహాల వల్ల సమాజానికి కలిగే హానిని వివరించండి. ఈ సందర్భంలో క్రింది అంశాలను దృష్టిలో ఉంచుకోండి.

(i) బాల్య వివాహ వ్యతిరేక చట్టం - దాని అమలు

(ii) ఆడ పిల్లకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండి వుండాలి.

(iii) గ్రామాలలో ఇప్పటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. వాటిని అరికట్టడానికి వారిలో అవగాహన కల్పించాలి. దానికోసం వారికి చదువు చెప్పించాలి.

(iv) ప్రేమ పేరుతో మోసపోతున్న యువతులను హెచ్చరించాలి.

(v) ప్రదర్శనలు, ఉపన్యాసాల ద్వారా వారిలో జాగరూకత తేవాలి - ఉదా: తోలు బొమ్మలాటలు, వీధి నాటకాలు, మొదలైనవి.

# తెలుగు (TELUGU)

# (205)

## అభ్యసన మూల్యాంకనము III

## Assignment - III

## (పాఠములు 18 నుండి 25 + నవలిక)

మొత్తం మార్కులు : 25

సూచన : (1) అన్ని ప్రశ్నలకు సమాధానములు తప్పక వ్రాయవలెను. మార్కులు అన్నిటికీ సమానము.

(2) సమాధాన పత్రములోని పై భాగములో మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు, అధ్యయన కేంద్రము పేరు, విషయము (సబ్జెక్టు) మొదలైనవి రాయండి.

I. క్రింది ప్రశ్నల్లో <u>రెండింటికి</u> 60-80 మాటల్లో జవాబు వ్రాయండి.

(a) పౌర క్రీడలన్నీ జానపద క్రీడలేనని ఎలా చెప్పగలం? ఒలంపిక్ చిహ్నం గురించి రాసి దాని ప్రాముఖ్యత ఏమిటో తెల్పండి.

(b) క్రింది పదాలకి పర్యాయ పదాలు రాయండి.
(i) ఎండ్రి (ii) సూర్యుడు (iii) బంగారం (iv) గరుడుడు (v) అమరేంద్రుడు

(c) "... దైత్య చం, దనవనమందు గుంటక యుత క్షితి జాతము భంగి బుట్టి నా, డు"
ఇందులో గల అలంకారమును దెల్పి, దాని లక్షణమును రాయండి.

II. క్రింది ప్రశ్నల్లో <u>రెండింటికి</u> 60-80 మాటల్లో జవాబు రాయండి.

(a) గరుడుడు అమృతం దగ్గరకు ఎలా వెళ్ళాడు?

(b) కొంగ తన సత్ప్రవర్తనకు కారణంగా చెప్పిన కథను మీ స్వంత మాటలలో రాయండి.

(c) "దేవ దుందుభులుడు వీధి దీటు కొలుప
నమలులందంద పుష్ప వర్షములు గురియ
ముని జనంబులు జయజయ ధ్వనులొనర్ప
దక్ష వాటంబు జొచ్చె గౌతమ తనూజ".
ఈ పద్య భావం రాసి, గణ విభజన చేసి ఏ పద్యమో తెల్పండి.

III. క్రింది దానికి 250 మాటల్లో జవాబు రాయండి.

పర్యావరణ కలుషితానికి మానవుడే కారకుడని మీరు విశ్వసిస్తారా? అయితే కారణాలు చెప్పండి.

లేదా

ఓటర్లను ఆకర్షమించడానికి రాజకీయ నాయకులు చేసే కొన్ని మోసాలు, జిమ్మిక్కులు ఎలా వుంటాయో రాయండి. ఈనాడు కూడ ఇటువంటి మోసాలు జరుగుతున్నాయా?

IV. క్రింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

సమాచార సాంకేతిక విప్లవం ప్రగతికి సూచిక అని మీరు అంగీకరిస్తారా? వివరించండి?

లేదా

మన దేశ పరిస్థితులని పార్వతీశం ఎలా బాగుపరచగలననుకున్నాడు?

ప్రాజెక్టు పని:

V. ధూమ్రపానం వల్ల, పొగాకు గుట్కాల సేవన వలన యువతకు కలుగుతున్న హాని ఏమిటో వివరించండి. దీనిని చర్చిస్తున్నప్పుడు క్రింది అంశాలను పరిశీలించండి.

(i) ధూమ్రపానానికి వ్యతిరేకంగా వచ్చిన చట్టం - దాని అమలు

(ii) మీరు ఒక సర్వేని చేయండి - అందులో

(iii) వీటికి అలవాటు పడిన యువత వయస్సు, ఆడవారెంత మంది మగవారెంత మంది మొదలైన వివరాలు సేకరించండి.

(iv) 15 సంవత్సరాల వయస్సు నుండి వీటికి అలవాటు పడటానికి కారణాలు వెదకండి - తెలుసుకోండి.

(1) ప్రకటనలు, (2) స్నేహితులు (3) హాయిని కలిగిస్తుందనే భావన వంటి విషయాలను పరిశీలించి యువతను దీనికి విముఖులుగా చేయడానికి మీరేం సూచను చేస్తారో తెలియజేయండి.